

మధురై బహిరంగసభలో... తిరుపతి జిల్లా సిపిఎం నేతలు..!

ఈనెల 2-6 తేదీల్లో మధురైలో సిపిఎం 24వ జాతీయ మహాసభలు జరిగిన నేపథ్యంలో చివరిరోజు ఆదివారం జరిగిన బహిరంగసభలో తిరుపతి జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, జిల్లా నేతలు జయచంద్ర, సాయిలక్ష్మి, లక్ష్మి, హేమలత, నరేంద్ర తదితరులు

పోస్టల్ ప్రైవేటీకరణపై ఉక్కు పిడికిలి

కార్పొరేట్ల సంతృప్తికై ప్రభుత్వ రంగానికి 'ఉరి'

పోస్ట్ మెన్, ఎంటీఎస్ రాష్ట్ర మహాసభల్లో వక్తల ఉద్ఘాటన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

కార్పొరేట్లను సంతప్తి పరిచేందుకు మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగానికి ఉరి వేస్తోందని అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ మండిపడింది. మరీ ముఖ్యంగా తపాలా వ్యవస్థను ప్రైవేటీకరించేందుకు భీష్మించుకు కూర్చున్న మోడీ ప్రభుత్వ ప్రయత్నాలపై ఉక్కు పిడికిలి బిగిస్తామని స్పష్టం చేసింది. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని మహేష్ కల్యాణ సదన్ లో అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్ట్ మెన్, ఎంటీఎస్ రాష్ట్ర మహాసభలు ఆదివారం ప్రారంభం అయ్యాయి. మూడు రోజులు పాటు సమావేశాలు జరుగుతాయి. మొదటి రోజులో భాగంగా సంఘం జాతీయ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం శ్రీకాళహస్తి పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. చౌకగా సేవలు అందిస్తున్న తపాలా శాఖను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను భారీ నినాదాల ద్వారా నిరసించారు. తపాలా శాఖను ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవడానికి ఉద్యోగులుగా తాము చేస్తున్న పోరాటాలకు సహకరించాలని ప్రజలను అభ్యర్థించారు. ర్యాలీ అనంతరం పోస్టల్ ఉద్యోగుల హక్కుల కోసం అశువులు బాసిన నాయకులకు నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన మహాసభలనుద్దేశించి నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ సంఘ సెక్రటరీ జనరల్ జనార్ధన్ ముజుందార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో అమలు చేస్తున్న విధానాలను పోస్టల్ ఉద్యోగులందరూ ఐక్యంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పోస్టుమేన్ కేడర్ ను నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న ఇండిపెండెంట్ డెలివరీ సెంటర్స్, కామన్ డెలివరీ సెంటర్స్ ను తిప్పికొట్టాలని పోస్టుమేన్, ఎమ్.టి.ఎస్ జెనరల్ సెక్రటరీ ఆర్.పి.సారంగ్ కోరారు. మోడీ కార్పొరేట్ల భజన చేస్తూ లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకు తాకట్టు పెట్టేస్తున్నాడని ఎంటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మురళి విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు మోడీ చర్య గొడ్డలి పెట్టు లాంటిదని మండిపడ్డారు. జి.డి.ఎస్ ఉద్యోగులకు తక్షణమే సివిల్ సర్వెంట్స్ హోదా కల్పించాలని, కమలేష్ చంద్రా కమిటీలో మిగిలి ఉన్న అన్ని సానుకూల సిఫార్సులను వెంటనే కేంద్ర ప్రభుత్వం అమలుచేయాలని ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం జెనరల్ సెక్రటరీ ఎస్.ఎస్.మహాదేవయ్య డిమాండ్ చేశారు. పోస్టల్ శాఖను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పోస్టల్ యాక్ట్-2023 ను వెంటనే రద్దు చేయడానికి ఉద్యోగులంతా కేడర్ లతో సంబంధం లేకుండా పోరాడాలని ఎన్ఎఫ్ జి.డి.ఎస్.మాజీ జెనరల్ సెక్రటరీ పాండురంగారావు పిలుపునిచ్చారు. విజయవాడ పోస్టల్ రీజియన్ పోస్టు మాస్టర్ జెనరల్ డీ.ఎస్.వి.ఆర్.మూర్తి, ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు గణపతి, ఎమ్. శ్రీనివాసరావు, వై.మర్రిరెడ్డి, మాజీ రాష్ట్ర సంఘ నాయకులు సుధాకర్, రిసెప్షన్ కమిటీ ఛైర్మన్ ఖుర్షీద్, స్థానిక రిసెప్షన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.మురళీ, ప్రధాన కార్యదర్శి బి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ వేగవంతం: కందారపు మురళి

దేశంలో పోస్టల్ తో పాటు రైల్వే, రోడ్డు, రవాణా, బొగ్గు గనులు, ఓడల నిర్మాణం, డిఫెన్స్, విద్యుత్తు, స్టీలు, పెట్రోలియం, టెలికం, బ్యాంకు, ఇన్సూరెన్స్ రంగాలను ప్రైవేటుపరం చేయటానికి మోడీ ప్రభుత్వం వేగవంతంగా వ్యవహరిస్తోందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి అన్నారు. శ్రీకాళహస్తిలోని మహేష్ కల్యాణ సదన్ లో ఆదివారం జరిగిన అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్ట్ మెన్, ఎంటీఎస్ రాష్ట్ర శాఖ మహాసభలకు మురళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మోడీ అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో ఐదు శాతం జనాభా వద్ద 70 శాతం సంపద పోగైందనీ, 2018 అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే 90 శాతం కుటుంబాలు పేదరికంలోకి వెళ్లాయని సర్వేలు ప్రకటించాయని గుర్తు చేశారు. 17 శాతం దారిద్ర్యం పెరిగిందనీ, అట్టడుగున ఉన్న 50 శాతం జనాభా వద్ద కేవలం 3 శాతం సంపద ఉండటం చూస్తే అసమానతలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెస్తున్న లేబర్ కోడ్స్ కార్మికుల కు బానిసత్వం పెంచడానికి తోడ్పడే సాధనంగా ఆయన అభివర్ణించారు. పని గంటలు పెంచడం, వర్కింగ్ కండిషన్స్ మార్చక పోవటం, యూనియన్ ఏర్పాటును సహించలేకపోవడం, ఆందోళనలు, పోరాటాలు, నిరసనలపై కక్ష సాధింపు పద్ధతిలో వ్యవహరించడానికి భారతీయ న్యాయ సంహిత 111వ సెక్షన్ ను బెయిలు లేని జైలు శిక్షలుగా మార్చారని తెలిపారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా లేబర్ కోడ్ లను ఉపసంహరించాలని కోరుతూ మే 20 తేదిన జరిగే దేశవ్యాప్త సమ్మెలో పోస్టల్ ఉద్యోగులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

శ్రీసిటీలో ఉచిత సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి - సత్యవేడు

ఈ నెల 9 నుంచి శ్రీసిటీలో 9, 10, 11వ తరగతుల పరీక్షలు పూర్తయిన విద్యార్థుల కొరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నారు. విద్యార్థులలో విజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక కోర్సులతో దీనిని రూపొందించారు. ఏప్రిల్ 9 నుండి మే 30 వరకు సోమవారం నుండి శుక్రవారం వరకు అన్ని పని దినాలలో సమ్మర్ క్యాంప్ జరగనుంది. శ్రీసిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విద్య, నైపుణ్య, శారీరక శిక్షణ కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విద్యా, నైపుణ్య శిక్షణలో కంప్యూటర్ కోర్సు, ఇంగ్లీష్ గ్రామర్, వ్రాత నైపుణ్యాలు, గణిత సూత్రాలు, పోటీ పరీక్షల మెళకువలు, జనరల్ నాలెడ్జి, ప్రపంచ వార్తలు తదితర అంశాలను పొందుపర్చారు. శారీరక శిక్షణలో భాగంగా యోగా, కరాటే, స్పోర్ట్స్, గేమ్స్ నేర్పించనున్నారు. ఇవికాక క్విజ్ పోటీలు, ఇంటరాక్టివ్ సెషన్‌లు నిర్వహిస్తారు. ప్రాథమిక చికిత్సలపై అవగాహన కల్పిస్తారు. శ్రీసిటీ ఫైర్ స్టేషన్, డానియలీ పరిశ్రమ సమీపంలోని శ్రీసిటీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో క్యాంపు నిర్వహించనున్నారు. ఇందులో పాల్గొనే వారందరికీ ఉచిత భోజన వసతి, శ్రీసిటీ జీరో పాయింట్, చెరివి కూడలి నుంచి ఉచిత వాహన సదుపాయం కల్పిస్తారు. పలు వస్తువులతో కూడిన కాంప్లిమెంటరీ కిట్ ను ప్రతి విద్యార్థికి పంపిణీ చేస్తారు. చివరగా శ్రీసిటీ పారిశ్రామిక కార్యకలాపాలపై అవగాహన, పరిశ్రమల సందర్శనతో క్యాంపు ముగుస్తుంది. శ్రీసిటీ మరియు పరిసర గ్రామాలకు చెందిన విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని శ్రీసిటీ ఫౌండేషన్ అధికారులు కోరారు. క్యాంపు లో చేరదలిచిన వారు 8331035857 (అన్ని పని దినాలలో ఉదయం 9:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే) నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

ఎట్టకేలకు పట్టుబడ్డ చిరుత

ప్రజాశక్తి - క్యాంపస్

వేదిక్ వర్సిటీ పరిధిలో గత మూడు నెలలుగా చిరుత సంచారంతో అక్కడి విద్యార్థులు, అధ్యాపకులు బెంబేలెత్తిపోయారు. రాత్రిపూట విద్యార్థులు తమ హాస్టళ్ల నుండి బయట తిరగవద్దని, చిరుత సంచారం నేపథ్యంలో అటవీశాఖ అధికారులు పలు ఆంక్షలను విధించారు. హాస్టళ్ల వద్ద వ్యర్థాలు వేయడంతో వాటిని తినడానికి వచ్చిన కుక్కలను తన ఆహారంగా గుర్తించిన చిరుత ఆ ప్రదేశాన్ని విడవకుండా ప్రతిరోజూ వచ్చి కుక్కలను ఎత్తుకెళ్లేది. దీంతోపాటు అడవి నుండి ఆహారం కోసం వచ్చే వన్యప్రాణులను ఆహారంగా చేసుకునేది చిరుత. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించిన అటవీ శాఖ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అయినా పులిజాడ కనిపెట్టలేకపోయారు. ఇక బోన్లు ఏర్పాటు చేయాలని అటవీశాఖ అధికారులు నిర్ణయించుకుని రెండు చోట్ల చిరుత పులిని బంధించడానికి బోనులను ఏర్పాటు చేశారు. అయితే బోన్లు ఏర్పాటు చేసి 60 రోజులకుపైగా గడిచినా చిరుత బోనుకు చిక్కకుండా చాకచక్యంగా తన ఆహారం కోసం వచ్చి వెళ్ళేది. ఈ నేపథ్యంలో రాత్రిపూట గస్తీ తిరిగే పోలీసులకు చిరుత కనపడ్డ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. శనివారం ఎట్టకేలకు చిరుత అటవీశాఖ ఏర్పాటు చేసిన బోనులో చిక్కుకుంది. పులి బోనులో చిక్కుకుంది అన్న వార్త ఆదివారం తెల్లవారేసరికి వర్సిటీ మొత్తం పాకింది. దీంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. బోనులో ఉన్న చిరుతను వెటర్నరీ డాక్టర్ అర్జున్ సహాయంతో అటవీ అధికారులు చాకచక్యంగా బంధించి చిట్వేలు మండలం బాలయపల్లి దట్టమైన అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. అయితే వర్సిటీ పరిధిలో రెండు చిరుతపులులు సంచరిస్తున్నాయని అటవీ శాఖ అధికారులు అనుమానించారు. శనివారం ఒకటి పట్టుబడిందని, మరొకటి కూడా ఉండి ఉంటుందా? అన్న అనుమానం విద్యార్థుల్లో ఉంది.

'ఉపాధి'తో గ్రామాలకు పండుగ

స్పెషల్ ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

'తిరుపతి జిల్లా వ్యాప్తంగా పల్లె పండుగ కార్యక్రమంతో స్వల్ప కాలంలో వివిధ రకాల మౌలిక సదుపాయాలను కల్పించి గ్రామీణ ప్రాంతాల రూపురేఖలను మార్చి ప్రజలకు ఉపయోగంలోకి తీసుకొచ్చాం... మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకొని 1.72 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించాం' అని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. తిరుపతి జిల్లా పరిధిలో గడిచిన, కొత్త ఆర్థిక సంవత్సరం 2025-26 కు సంబంధించి తిరుపతి జిల్లా పరిధిలో డ్వామా విభాగ ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలను 'ప్రజాశక్తి' నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వివరించారు.

ప్రజాశక్తి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి గత ఆర్థిక ఏడాదిలో గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనకు ఎంత నిధులు వెచ్చించారు?

డ్వామా పీడీ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఇచ్చిన యాక్షన్ ప్లాన్ మేరకు 100 కోట్ల రూపాయలతో 209.75 కిలోమీటర్ల సిసి రోడ్లు, 3.8 కిలోమీటర్ల తారు రోడ్డు, 2.76 కిలోమీటర్ల మెటల్ రోడ్లు, 6.24 కిలోమీటర్ల టూరిజం రోడ్లు, 2.01 కిలోమీటర్ల వ్యవసాయ గోడౌన్లకు రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాము. ఇప్పటివరకు తిరుపతి జిల్లా చరిత్రలో ఈ విధంగా పల్లె పండుగ ద్వారా ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని జిల్లా యంత్రాంగం సంయుక్తంగా కషి చేయడంతో మంచి విజయాన్ని సాధించగలిగాము. పనుల తీరుపై ఉదయం 3 మండలాలలో జరిగే అభివద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించిన అనంతరమే కార్యాలయానికి వస్తాను.

ప్రజాశక్తి : భూగర్భ జలాల సంరక్షణకు, పెరుగుదలకు తీసుకున్న చర్యలను వివరించండి?

డ్వామా పీడీ : గత ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 4853 చెరువులలో పూడికతీత కార్యక్రమాలను చేపట్టి, చెరువులను పునరుద్ధరణ చేసి 450 కోట్ల లీటర్ల నీటిని భూమిలోకి ఇంకింప చేసాము. దీనికోసం 124 కోట్ల రూపాయలను కూలీలకు వేతనాలుగా చెల్లించడం జరిగింది. ప్రస్తుతం బోర్లు వేస్తే వందల అడుగులలో నీటి జాడలు కనిపిస్తున్నాయి.

ప్రజాశక్తి : పాడి రైతులకు ఉపకరించే కార్యక్రమాలు ఏదైనా చేశారా?

డ్వామా పీడీ : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాడి రైతులకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా క్యాటల్ షెడ్స్ నిర్మాణం చేశాం. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పంచ ప్రాధాన్యతలతో రాబోయే మూడు మాసాలలో జిల్లాలు పశువులకు నీటి తొట్టెల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. ఇందుకోసం 1600కు పైగా పశువుల నీటి తొట్ల ఆవశ్యకతను గుర్తించి రూ 4.96 కోట్లతో అంచనాలను తయారుచేసి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు వీటిని పూర్తి చేయాలని నిర్ణయించాం. అలానే సేద్యపు నీటి కుంటలు, రూ.30 కోట్ల వ్యయంతో 3500 సేద్యపు నీటి కుంటలు నిర్మించాలని లక్ష్యంగా ఎంచుకున్నాం.

'ప్రజాశక్తి'తో డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్

ప్రజాశక్తి : ఈ ఆర్థిక సంవత్సరంలో ఎన్ని లక్షల కుటుంబాలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించనున్నారు?

డ్వామా పీడీ : 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 1.75 లక్షల కుటుంబాలకు పని దినాలు కల్పించి రూ.300 కోట్ల రూపాయలను వేతనాల రూపంలో చెల్లించాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. గతంలో కన్నా వేతనం ఈ ఆర్థిక సంవత్సరంలో పెరిగింది. రూ.307 రూపాయలను వేతనంగా కూలికి చెల్లించనున్నాం. గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా 200 కోట్ల రూపాయలతో ఈ ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ గ్రామాలలో 100శాతం సిసి రోడ్లను నిర్మించాలని, పూర్తయిన తరువాత గ్రామాలకు అనుసంధానం చేయడం జరుగుతుంది.

రామయ్య భక్తులకు అన్నప్రసాదాలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు విశేషంగా విచ్చేసే వేలాది మంది భక్తులకు నిరంతరాయంగా రుచికరమైన అన్నప్రసాదాలను టీటీడీ అందిస్తోంది. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు నిరంతరాయంగా తాగునీరు, మజ్జిగ అందిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో ఎండ వేడిమి నుండి భక్తులకు ఇబ్బంది లేకుండా జర్మన్ షెడ్లు, కూలర్లు ఏర్పాటు చేశారు. ప్రతి రోజు రుచికరమైన అన్నం, సాంబరు, రసం, మజ్జిగ, పచ్చడి, కర్రీ, బెల్లం పొంగలి అందిస్తారు. ఇందుకోసం దాదాపు 50 మంది టీటీడీ అన్నప్రసాదం విభాగం సిబ్బంది పనిచేస్తున్నారు. శ్రీవారి సేవకుల ద్వారా ఉదయం నుండి వడపప్పు - పానకం పంపిణీ చేస్తున్నారు.

విద్యుత్ యుజి కేబుల్స్ బుగ్గి

ప్రజాశక్తి -తిరుపతి సిటి

అలిపిరి సెక్షన్ పరిధిలోని రుయా హాస్పటల్ వద్దనున్న 132 కె.వి అండర్ గ్రౌండ్ కేబుల్స్ ను గుర్తు తెలియని వ్యక్తులు 3 కేబుల్స్ ను మంట పెట్టడం తో విద్యుత్ శాఖ కు 10 లక్షలు ఆస్తినష్టం వాటిల్లిందని ఎస్.ఈ. పీ.సురేంద్ర నాయుడు తెలిపారు. ఈ మేరకు సంఘటన స్థలానికి ఆదివారం సాయంత్రం ఎస్.ఈ.తో పాటు ఆపరేషన్ టౌన్ డివిజన్ ఈ.ఈ. చంద్ర శేఖర్ రావ్, రుయా హాస్పిటల్ ఏమ్.డి. సంఘటన స్థలన్నీ పరిశీలించారు. పాదచారులకు ఇబ్బంది కలగకుండా వెంటనే మరమ్మతులు ప్రారంభించారు. ఈ సమస్యను పునరావతం కాకుండా చూసుకోవాలని ఎస్ ఈ సూచించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన వారిలో కన్స్ట్రక్షన్ ఈ ఈ. బాలాజీ, విద్యుత్ ఏడిలు ఆంజనేయులు,ముని ప్రసాద్, ఏ.ఈ.లు ఉమాపతి, భాష ఉన్నారు.

జేసిఐ ఆధ్వర్యంలో పానకం పంపిణీ

ప్రజాశక్తి - క్యాంపస్

తిరుపతి శ్రీరాములవారి గుడి వద్ద జెసీఐ ఆధ్వర్యంలో వడపప్పు, పానకం, ప్రసాదం పంపిణీ చేసారు. జేసీఐ అంతర్జాతీయ కమిషన్ ఛైర్మన్ డా. ఎన్బి హర్షవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. శ్రీరామనవమి సందర్భంగా 5వేల మంది భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఎం భాస్కర్ నాయుడు, జోన్ డైరెక్టర్ మణి సందీప్, తిరుపతి శాఖ అధ్యక్షుడు శేషసాయి, కార్యదర్శి దిలీప్ కుమార్, జ్యోత్స్న, డాక్టర్ రవి, మహేష్ రెడ్డి, రమణన్, వై ఎస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత ఏది..?

ఉద్యోగోన్నతి కల్పించినా పాత జీతమే..

రోడ్డెక్కిన విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు

నిత్యం ప్రాణాలతో చెలగాటమాడే చోట విధులు. ప్రమాదపు అంచున ప్రతిరోజూ సాహసం. సమాజానికి వెలుగిచ్చేందుకు విద్యుత్ కార్మికులు తమ జీవితాలను చీకటిమయం చేసుకుంటున్నారు. అయినా ప్రభుత్వానికి గాని, డిస్కం అధికారులకు కానీ కనీసం కనికరం లేదు. తమ సమస్యల పరిష్కారానికి తప్పని సరి పరిస్థితుల్లో విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొంది. అయినా యాజమాన్యంలో స్పందన లేకపోవడం గమనార్హం.

ప్రజాశక్తి-తిరుపతి సిటి

నిత్యావసరమైన కరెంట్‌ను ఎలాంటి ఆటంకాలు లేకుండా వినియోగదారులకు అందించడంలో ఉద్యోగులు, కార్మికుల పాత్ర చాలా కీలకం. అందులో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికుల పాత్ర ఎంతో ఉంది. కరెంట్ అంటే మనకు గుర్తొచ్చేది షాక్. నిత్యం ప్రమాదపు అంచున విద్యుత్ కార్మికులు, ప్రాణాలకు తెగించి విదులు నిర్వహిస్తుంటారు. ఏపిఎస్‌పిడిసిఎల్ పరిధిలో 8500 మంది కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి ఆర్యోగ, ఉద్యోగ భద్రత లేదు. కనీస వేతనాలు ఇస్తే ఒట్టు. ఎట్టకేలకు పోరాటాల ద్వారా ప్రమోషన్లు (పదోన్నతులు) తెప్పించుకోగలిగారు. కానీ వేతనాలు మాత్రం పెరగలేదు. ఆకాశాన్ని అంటుతున్న ధరల పెరుగుదల వల్ల సామాన్యుడికి అవస్థలు తప్పడం లేదు. కుటుంబం గడవడమే కష్టంగా మారింది. అలాంటి తరుణంలో పెరుగతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోగా, ఇచ్చే అరాకొరలో కూడా కోతలు పెట్టడం విడ్డూరం. ఇలా అనేక సమస్యలతో అవస్థలు పడుతున్న కార్మికులు విధిలేని పరిస్థితుల్లో తమ సమస్యల పరిష్కారానికి రోడ్డెక్కారు. తమ న్యాయమైన 11 డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ మార్చి 24వ తేది నుంచి డిస్కం కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్షలకు పూనుకున్నారు. ఈ సందర్భంగా కార్మికుల ఆవేదన వారి మాటల్లోనే..

మంత్రి లోకేష్ హామీలు అమలు చేయాలి

చిరంజీవి, షిఫ్ట్ ఇన్‌ఛార్జి, శ్రీకాళహస్తి

2024 ఎన్నికల సందర్భంగా నారా లోకేష్ కాంట్రాక్ట్ కార్మికులందర్ని పర్మినెంట్ చేస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చారు. ఎప్పటికైనా రెగ్యులర్ అవుతామని ఆశతో విద్యుత్ సంస్థలోఏళ్ల తరబడి పని చేస్తున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు అవుతున్న కార్మికులను పర్మినెంట్ చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం. లోకేష్ ఇచ్చిన ఎన్నికల హామీని ఇప్పటికైనా అమలు చేయాలి.

కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి :

సౌందర్యరాజన్, షిఫ్ట్ ఇన్‌చార్జీ, రేణిగుంట

కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఆశల పల్లకిలో ఎక్కించి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం శోచనీయం. ఎన్నికలల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను బేషరతుగా రెగ్యులర్ చేయాలి. రెగ్యులరైజ్ చేసేలోపు మినిమం టైమ్‌స్కేల్ అమలు చేసి, థర్డ్‌పార్టీ కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి, సంస్థ నుంచి కార్మికులకు డైరెక్ట్‌గా వేతనాలు చెల్లించాలి.

ఉద్యోగోన్నతులకు తగ్గ జీతం ఇవ్వాలి

బాబుయాదవ్, షిఫ్ట్ ఆపరేటర్, తిరుపతి

గతంలో అనేక సంవత్సరాలుగా వాచ్‌అండ్ వార్డుగా పనిచేస్తున్న వారికి ఐటిఐ అర్హతతో షిఫ్ట్ ఆపరేటర్‌గా ఉద్యోగోన్నతి ఇచ్చారు. సుమారు 165 మందికి ఉద్యోగోన్నతి వచ్చింది. కానీ జీతం తగ్గించారు. ఇతర ఏ డిస్కంలో లేని విధంగా కేవలం ఎస్‌పిడిసిఎల్‌లోనే ఇలా వేతనాల్లో కోత విధించడం బాధాకరం. ఎక్కడైన ప్రమోషన్ వస్తే జీతం పెరుగుతుంది. దానికి విరుద్ధంగా ఉన్న జీతంలో కూడా కోత పెట్టడం సరైనది కాదు. ఉద్యోగోన్నతులకు తగ్గట్టు జీతాలు పెంచాలి.

తెలంగాణలోలా జీతాలు ఇవ్వాలి

రవికుమార్, షిఫ్ట్ ఆపరేటర్, తిరుపతి రూరల్

పక్కనే ఉన్న మరో తెలుగురాష్ట్రం తెలంగాణాలో లాగా విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు ఆంధ్రాలో కూడా జీతాలు పెంచి ఇవ్వాలి. తెలంగాణలో కాంట్రాక్ట్ స్కిల్ కార్మికులకు నెలకు రూ.43,162 చెల్లిస్తుంటే ఏపిలో మాత్రం పెరిగిన వేతనాలతో కలిపి కేవలం రూ.27,953 మాత్రమే చెల్లిస్తూ, 26వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేస్తుంది. తెలంగాణ తరహా జీతాలు ఆంధ్రాలో కూడా ఇవ్వాలి.

ఉద్యోగ భద్రత కల్పించాలి ఎం.ఆరోగ్యదాసు, స్టోర్స్ హామాలీ



కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణ చట్టాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తోంది. స్మార్ట్‌మీటర్ నేపథ్యంలో పీస్‌రేట్ కార్మికులుగా పని చేస్తున్న మీటర్ రీడర్ల, బిల్ కలెక్టర్లు ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి వచ్చింది. స్టోర్ హమాలీలకు ఓపెన్ టెండర్ విధానం వల్ల ఉపాధి ప్రశ్నార్ధకం అయింది. అర్హత ఉన్నవారికి అపరేటర్లుగా మిగిలిన వారికి ఆఫీసుల్లో నియమించాలి. బిల్ కలెక్షన్ ఏజెంట్లు, ఎస్‌పిఎం కార్మికులు, స్టోర్ హామాలీలకు కనీసం వేతనాలు ఇవ్వాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి.

సంస్థకు నష్టాలు కల్గించే విధానాలు మానుకోవాలి: ప్రతాప్, షిఫ్ట్ ఆపరేటర్

బడా పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు అయ్యే ఖర్చులను ప్రభుత్వం చెల్లించినట్లయితే డిస్కములకు నష్టాలే ఉండవు. అదాని వంటి సంస్థల నుంచి అధిక ధరలపై బొగ్గును కొనుగోలు చేయడం, స్మార్ట్‌మీటర్ల పేరుతో, ట్రాన్స్‌ఫార్మర్ల పేరుతో అత్యధిక లాభాలతో ప్రయివేట్ కంపెనీలకు కాంట్రాక్టులు కట్టబెడుతున్నాయి. ఈ విధానాలే విద్యుత్ సంస్థను నష్టాలు పాలు చేస్తున్నాయి.

నేడు సిఎండి కార్యాలయం వద్ద మహా ధర్నా

ప్రజాశక్తి-తిరుపతి సిటి

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 7వ తేది సోమవారం ఏపిఎస్‌పిడిసిఎల్ సిఎండి కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రదాన కార్యదర్శి కుమార్ తెలిపారు. 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కములలో పని చేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు, అవుట్‌సోర్సింగ్, డైలీవేజ్, పీస్‌రేట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి 7వ తేది సిఎండి కార్యాలయం వద్ద ధర్నా చేపడుతున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి. రెగ్యులరైజ్ చేసేలోపు మినిమం టైమ్ స్కేల్ అమలు చేసి, సంస్థే డైరెక్ట్ పేమెంట్ ఇవ్వాలి. కాంట్రాక్ట్ కార్మికులు 2022 పిఆర్సీ అరియర్స్ వెంటనే చెల్లించాలి. 10 నుంచి 15 సంవత్సరాలుగా వాచ్ అండ్ వార్డుగా పని చేసి ప్రమోషన్ రూపంలో షిఫ్ట్ ఆపరేటర్ అయిన కార్మికులకు రూ.27,953 వేతనాలు చెల్లించాలి. ఫీల్డ్ అసిస్టెంట్ అయిన వారికి స్కిల్డ్ వేతనం కల్పించాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి. విద్యుత్ స్టోర్ హమాలీలకు పీస్‌రేట్ రద్దు చేసి కనీస వేతనాలు చెల్లించాలి. వారి ఈపిఎఫ్, ఈపిడిసిఎల్‌లో ఇచ్చే విధంగా ఇక్కడ కూడా ఇవ్వాలి, 11 డిమాండ్ల పరిష్కారానికి మార్చి 24వ తేది నుంచి డిస్కం కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్షలు చేస్తున్నామని, కార్మికులు దీక్షలపై యాజమాన్యం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. విధిలేని పరిస్థితుల్లో సిఎండి కార్యాలయం వద్ద ఈ నెల 7వ తేదిన ఉదయం 9 గంటలకు దర్నా చేపడుతున్నామన్నారు. డిస్కమ్ పరిధిలోని నాలుగు జిల్లాలకు చెందిన విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు ఈ ధర్నాకు పెద్ద సంఖ్యలో హజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులకు చేయూత

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో నర్సింగరావుపేటలోని బాలసదన్ పాఠశాలలో చదువుతున్న 35 మంది చిన్నారులకు ప్రగతి కుటుంబ సభ్యుడు ధమాయి శ్రీనివాసులు సహకారంతో చిన్నారి ధమాయి చరిత పుట్టిన రోజు సందర్భంగా దుప్పట్లు, టవళ్లు, బుక్స్, స్టేషనరీ అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రెజరీ కాటూరి శ్రీనివాసులు, ప్రగతి కుటుంబ సభ్యులు వాకటి రామ్మోహన్ రావు, పయ్యావుల మురళి నాయుడు, కె ఆర్ ఎం, పిల్లిల్ల శ్రీనివాసులు, కోట వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ దయాకర్, లలిత బ్రాండ్ వెంకటేశ్వర్లు, నారాయణ, పోతిరెడ్డి పెంచలయ్య, సంచి ముని ప్రసాద్, డిష్ నాగరాజు, ఎగ్గి రెడ్డి విజయకుమార్, వాకాటి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల వద్ద అపరిశుభ్రం

ప్రజాశక్తి- వెంకటగిరి టౌన్ : వెంకటగిరి మున్సిపాలిటీ పరిధి, క్రాస్ రోడ్డు నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లే రోడ్డులో గురుకుల బాలికల వసతి గృహం వద్ద ప్రహరీ గోడ ఆనుకొని చెట్లు పెరిగిపోయి, చెత్త, చెదారాలతో అపరిశుభ్రంగా ఉంది. పక్కనే బాయ్స్ హాస్టల్స్ కూడా ఉన్నాయి. అదే దారిన హాస్టల్ విద్యార్థులు వెళుతూ ఉంటారు. చెత్త చెదారాలతో విషసర్పాలు చేరుతున్నాయి. శానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ కమిషనర్ స్పందించి ఈ ప్రాంతంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, దోమల నివారణకు తగు చర్యలు చేపట్టాలని, సైడ్ కాలువలో దోమలు ఉత్పత్తి కాకుండా దోమల నివారణకు ఆయిల్ బాల్స్‌లు వదలాలని స్థానికులు కోరారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - రామచంద్రపురం : మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు సత్ప్రవర్తనను అలవర్చుకోవాలని ట్రైన్ ఐపీఎస్ బొడ్డు హేమంత్ అన్నారు. ఆదివారం రామచంద్రపురం పోలీస్ స్టేషన్‌లో ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను అనుమానితులను, పిలిపించి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లందరూ సమాజంలో క్రమశిక్షణగా, సత్ప్రవర్తనతో నడుచుకోవాలని వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. చట్టాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీంద్ర నాయక్, ఏఎస్ఐ శేఖర్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, ఓబుల్ రెడ్డి, మహేష్, ధనుంజయులు, రమేష్, యోబు, దివ్య, త్యాగరాజులు, సురేష్, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్ ఏఎస్ఐ రఘు మృతికి కుమారస్వామి నివాళి

నివాళులర్పిస్తున్న కుమారస్వామి రెడ్డి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండల వేపగుంట అక్కేరి దళితవాడకు చెందిన యువరాజ్ అలియాస్ అనిల్ వైసిపి నాయకుడి తండ్రి ఏఆర్ ఏఎస్ఐ రఘు బస్సు దిగి రోడ్డు దాటుతుండగా ప్రమాదం జరిగి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఆర్కే రోజా అన్న వై.కుమార్ స్వామి రెడ్డి ఆయన మృతి పట్ల నివాళులు అర్పించారు. ఆయన వెంట వైసిపి నాయకులు నగరి కన్వీనర్స్ లక్ష్మణ మూర్తి, పుత్తూరు రూరల్ అధ్యక్షులు అన్నా లోకనాథం, మండల ఎస్సీ సెల్ మునిరాజా, గొల్లపల్లి సర్పంచ్ దేవేందర్ రెడ్డి, మైనార్టీ శ్యామలాల్, కృష్ణ సముద్రం రవి బాబు, రాజారత్నం, వైఎస్ఆర్పిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడికి సన్మానం

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు: తలకోన సిద్దేశ్వర స్వామిని దర్శించుకొనేందుకు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు మాదిగ ఆదివారం తలకోనకు వచ్చారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గురు శంకర్ ప్రసాద్, ఏపీ ఎమ్మార్పీఎస్ చిత్తూరు ఉమ్మడి జిల్లాల సలహాదారుల అధ్యక్షులు రోడ్డ పరంధామయ్య, చిత్తూరు జిల్లా ఎమ్మార్పీఎస్ యువ నాయకులు దాము మాదిగ, ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా గురు శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ శనివారం రాయచోటిలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా దాసరి సువర్ణ రాజు పాల్గొన్నారని తెలిపారు.

ఘనంగా పులివర్తి వినీల్ జన్మదిన వేడుకలు

పులివర్తి వినీల్ పుట్టిన రోజు వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- రామచంద్రాపురం: టిడిపి యువ నాయకులు పులివర్తి వినిల్ జన్మదిన వేడుకలను ఆదివారం రామచంద్రాపురం, చంద్రగిరి, అనుపల్లెలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలరెడ్డి, జనార్ధన్ చౌదరి, అర్జున్ నాయుడు, చేకూరి వెంకటప్రసాద్ కోరా హరి ప్రసాద్, సుగుణమ్మ, బండి విజయ్ కుమార్ రెడ్డి, లీలా ప్రకాశ్ రెడ్డి, ఆకా దేవరాజులు, పంతల చిట్టిబాబు, వెంకటేష్ నాయుడు, గజ్జల మహేష్, ప్రవీణ్ రాయల్, రాజుల గారి వినోద్ రెడ్డి, వి రమేష్ రెడ్డి, బాలకృష్ణ, మురళి రెడ్డి, దొమ్మలపాటి సతీష్, రామిరెడ్డి, ధనంజయ రెడ్డి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు టిడిపి యువ నాయకులు పులివర్తి వినీల్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వినిల్ పుట్టినరోజు సందర్భంగా బోడేవాండ్లపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భారీ కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గడ్డికి గడ్డు కాలమే..!

- వరి కోతకు కూలీల కొరత
- మిషన్లతో వరికోత
- మేతకు పనికి రాని గడ్డి
- పశువులకు గడ్డి కొరత
- ట్రాక్టర్ గడ్డి రూ.15 వేలు..!
- పాడి రైతులకు తప్పని కష్టాలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : పాడి రైతులకు గడ్డు రోజులు ఎదురవుతున్నాయి. ఎండు గడ్డి కొరత తీవ్రంగా ఉండటంతో పశు పోషణ రోజు రోజుకు భారంగా మారుతుంది. కూలీల కొరత తీవ్రంగా వేధిస్తుండటంతో పశు గ్రాసం కొరత తీవ్రమవుతోంది. కూలీల కొరతతో.. మండలంలో పాడిపై ఆధారపడే రైతులు ఎక్కువగా ఉన్నారు. ప్రతి ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో వచ్చే వరిగడ్డి పశువుల మేతకు రైతులు ఉపయోగిస్తారు. వరి సాగుచేసిన రైతులు కూలీలతో పంటను కోయించకుండా మిషన్లతో వరి పంటను కోయిస్తున్నారు. కొందరు రైతులు గడ్డిని పంట పొలాల్లోనే దగ్ధం చేస్తున్నారు. మండలంలో ఇదివరకు అన్ని గ్రామాల్లో వరి పంటను సాగు చేయడంతో వరి గడ్డి పుష్కలంగా లభించేది. ఇప్పుడు కొందరే సాగు చేయడంతో వరి గడ్డి కొరత తీవ్రంగా ఏర్పడింది. కొన్ని గ్రామాల్లో వరి సాగు చేయగా మరికొన్ని గ్రామాల్లో వారికి బదులు రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేశారు. ఈ ప్రాంతంలో ఉన్న పాడి రైతులు వరి గడ్డి కోసం పక్క మండలాల నుంచి లారీలు, ట్రాక్టర్లతో తెచ్చుకుంటున్నారు. వరిగడ్డి కొరత ఎక్కువగా ఉండడంతో ధరలు అమాంతం పెరిగిపోయాయి. పాడి రైతులు వరిగడ్డిని కొనలేక ఎక్కువ శాతం పచ్చిమేత, మొక్కజొన్న సొప్ప మీద ఆధారపడుతున్నారు.

ప్రత్యామాయంగా దాణాలు

వరిగడ్డి ధరలు ఈ సీజన్‌లో రెట్టింపు ధర పలుకుతోంది. గతంలో ఒక ట్రాక్టర్ వరిగడ్డి 4 వేల నుంచి 6 వేలు కాగా ఈ సీజన్లో 12 వేల నుంచి 15 వేల వరకు, లారీ వరిగడ్డి అయితే సుమారు 18 వేల నుంచి 25 వేల వరకు పెరిగింది. దీంతో రైతులకు పశుపోషణ భారంగా మారింది. పాడి రైతులు వరిగడ్డి ధరలు విపరీతంగా పెరగడంతో ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సొప్ప, పచ్చగడ్డి గ్రాసాలతో పాటు దాణాలను వాడుతున్నారు.

గడ్డి కొనలేని పరిస్థితి

ఈ సంవత్సరం వరి ఎండు గడ్డి ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. రోజు పశువులకు పచ్చిమేతతో పాటు కొంత వరి ఎండు గడ్డి వేసేవాళ్ళం. ఇప్పుడు ఎండు గడ్డి ధరలు పెరగ డంతో కొనలేని పరిస్థితి నెలకొంది. తప్పని పరిస్థితుల్లో ఎండు గడ్డిని అప్పులు చేసి అధిక ధరకు కొనుగోలు చేసి పశువులకు మేతగా వేస్తున్నాం.

- రమేష్, పాడి రైతు, చెన్నూరు

భారంగా పశుపోషణ

కూలీల కొరత కారణంగా వరి ఎండు గడ్డికి భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సొప్ప, పచ్చి మేతతో పాటు ఇతర పశు గ్రాసాలను పశువులకు మేతగా వేస్తున్నాం. ప్రస్తుతం దాణా ధరలు విపరీతంగా పెరగడంతో పశుపోషణ పాడి రైతులకు భారంగా మారింది. పాడి పరిశ్రమతో నష్టాలు వస్తున్నా నెట్టుకొస్తున్నాం.

- వెంకటేశ్వర్లు, పాడి రైతు, తుంగ పాలెం

పచ్చిమేత వేసుకోవాలి

ఎండుగడ్డి లేని సమయంలో పచ్చిమేత సొప్ప వేసుకొని పాడి పశువులను పోషించుకుంటే మంచి పోషకాలు లభిస్తాయి. ఎండు గడ్డిని వరి పంట కొయ్యగానే నిలువ చేసుకుంటే కొరత ఉన్న సమయంలో పాడి రైతులకు ఉపయోగపడు తుంది. ఈ సీజన్ లో ఎండు గడ్డికి డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల కోసం ఎన్.ఆర్.జి.ఎస్ పథకం కింద జిల్లాకు పది వేల ఎకరాలను పశువుల మేత కొరకు కేటాయిం చిందన్నారు. గూడూరు మండలంలో సుమారు 300 నుండి 350 ఎకరాల వరకు కేటాయిం చిందని తెలిపారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

-డాక్టర్ బి. సురేష్, సహాయ సంచాలకులు, పశు వైద్యశాల, గూడూరు

కొండెక్కిన దాణా ధరలు

మార్కెట్‌లో పశువుల దాణా ధారులు విపరీతంగా పెరిగాయి. శనగచక్క, కొబ్బరి పిట్టు, పెసర పొట్టు, పచ్చి చెక్క, మినప పొట్టుతో పాటు పలు రకాల దాణా ధరలు పెరిగాయి. కొంతమంది పాడి రైతులు పాల నుంచి లాభాలు రాకున్నా పశువులకు అప్పులు చేసి పశుగ్రాసం, దాణాలు పెడుతున్నారు. గతంలో పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులకు గడ్డి విత్తనాలు అందజేసేవారు. ఇప్పుడు కొంతమందికే ఇచ్చారని, మిగిలిన రైతులకు విత్తనాలు ఇవ్వాలని కోరుతున్నారు. దాణా ధరలను నియంత్రించి పాడి రైతులను ఆదుకోవాలని కోరారు.

తిరుపతి విశాఖ రైళ్లలో మే నెలాఖరు వరకూ బెర్తుల్లేవ్..!

డబుల్ డెక్కర్, తిరుపతి ప్రత్యేక రైలులో మాత్రమే ఖాళీలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: వేసవి సీజన్లో తిరుపతి, విశాఖకు వెళ్లేందుకు బెర్తులు లభించడం గగనంగా మారింది. ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని 120 నుంచి 60 రోజులకు కుదించిన నేపథ్యంలో మరింత డిమాండ్ పెరిగింది. తిరుపతి వెళ్లేందుకు ఉన్న తిరుమల ఎక్స్ప్రెస్ (18521), హౌరా-బెంగళూరు (12863), పూరి-తిరుపతి, బిలాస్పూర్-తిరుపతి, వివేక్ ఎక్స్ప్రెస్ (22504) వంటి రోజువారీ రైళ్లతోపాటు వారాంతపు, బై వీక్లీ ఎక్స్ప్రెస్ రైళ్లకు ఏడాది పొడవునా డిమాండ్ ఉండడంతో ప్రయాణికులు ఆశించిన తేదీ బెర్తులు పొందలేని పరిస్థితులు నెలకొన్నాయి. తిరుపతికి విశాఖ నుంచి బయలుదేరే ఒరిజినేటింగ్ రైళ్లు కేవలం రెండు (తిరుమల, డబల్ డెక్కర్ ఎక్స్ప్రెస్లు మాత్రమే. మిగిలినవన్నీ ఇతర ప్రాంతాల నుంచి విశాఖ మీదుగా నడిచేవి. దీంతో విశాఖ నుంచి తిరుపతి బయలుదేరే తిరుమల ఎక్స్ప్రెస్ (18521)కు ఏడాది పొడవునా తీవ్ర డిమాండ్ ఉంటోంది. డబుల్ డెక్కర్ మొదటినుంచి ఆదరణ అంతంత మాత్రంగానే ఉంది. ఈ రైలు విశాఖ నుంచి బయలుదేరే సమయం (రాత్రి 11 గంటలకు), తిరుపతి చేరే సమయం (మధ్యాహ్నం12.30గంటలకు) అనుకూలంగా లేకపోవడం, సుమారు 14 గంటలు కూర్చొని ప్రయాణించాల్సి రావడంతో డబుల్ డెక్కర్పై అంతగా ఆసక్తి చూపడం లేదు.

తిరుమల ఎక్స్ ప్రెస్ నెలాఖరు వరకు ఫుల్... తిరుమల ఎక్స్ప్రెస్ మే నెలాఖరు వరకు బెర్తులు ఉండిపోయాయి. అన్ని ఏసీ క్లాసులతోపాటు స్లీపర్ క్లాసు కోచ్లకు కూడా నిరీక్షణ జాబితా ఏర్పడింది. కొన్ని తేదీల్లో ఫస్ట్ ఏసీ బెర్తులు అంతంతమాత్రంగా అందుబాటులో ఉన్నాయి.

భువనేశ్వర్-తిరుపతి ఎక్స్ ప్రెస్ బెరులు ఫుల్.. తిరుమల మే నెలాఖరు వరకు బెర్తులు ఉండిపోయాయి.ఏసీ, స్లీపర్ క్లాసు కోచ్లకు కూడా నిరీక్షణ జాబితా ఏర్పడింది. కొన్ని తేదీల్లో ఫస్ట్ ఏసీ బెర్తులు అంతంతమాత్రంగా అందుబాటులో ఉన్నాయి.

భువనేశ్వర్-తిరుపతి ఎక్స్ ప్రెస్ బెర్తులు ఫుల్.. తిరుపతి మీదుగా విశాఖ, భువనేశ్వర్ నుంచి వెళ్లే వారాంతపు సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్లకు మే నెలాఖరు వరకు బెర్తులు ఉండిపోయాయి. ప్రతి శుక్రవారం అందుబాటులో ఉండే భువనేశ్వర్-తిరుపతి సూపర్ఫాస్ట్ ఎక్స్ప్రెస్ (22879), ప్రతి ఆదివారం నడిచే భువనేశ్వర్-తిరుపతి సూపర్ఫాస్ట్ ఎక్స్ప్రెస్ (22871)లకు మే నెలాఖరులో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ కోచ్లలో కొన్ని మినహా మిగిలినవి ఫుల్ అయిపోయాయి.

డబుల్ డెక్కర్, తిరుపతి ప్రత్యేక రైలుకు ఖాళీలు.. వారానికి మూడు రోజులు అందుబాటులో ఉండే డబుల్ డెక్కర్ ఎక్స్ప్రెస్లో సీట్లు ఖాళీఉన్నాయి. అలాగే ప్రతి సోమవారం విశాఖ నుంచి తిరుపతికి ఏప్రిల్ 28 వరకు ప్రవేశపెట్టిన ప్రత్యేక రైలుకు (08583) బెర్తులు అందుబాటులో ఉన్నాయి. వారానికి మూడు రోజులు అందుబాటులో ఉండే డబుల్ డెక్కర్ ఎక్స్ప్రెస్లో సీట్లు ఖాళీఉన్నాయి. అలాగే ప్రతి సోమవారం విశాఖ నుంచి తిరుపతికి ఏప్రిల్ 28 వ ప్రవేశపెట్టిన ప్రత్యేక రైలుకు (08583) బెర్తులు అందుబాటులో ఉన్నాయి.

సామాజిక సేవలో శ్రీ జనత సేవా మిత్ర హెల్పింగ్ హ్యాండ్స్

ప్రజాశక్తి - రామచంద్రాపురం: సామాజిక సేవలో శ్రీజనత సేవా మిత్ర హెల్పింగ్ హ్యాండ్స్ ముందంజలో ఉంటూ సామాజిక స్పృహను చాటుకొంటుంది. శ్రీ జనత సేవా మిత్ర హెల్పింగ్ హ్యాండ్స్ 6వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ముత్యాలరెడ్డిపల్లి నుండి అలిపిరి పాదాల మండపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీవారి పాదాల వద్ద కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించి కున్నారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షులు కిరిటి క్రిష్ణ మాట్లాడుతూ సమాజంలో అనేక మంది సామాజిక రుగ్మతలతో బాధపడుతున్నారని, కొందరికైనా సేవ చేయాలనే సంకల్పంతోనే సంస్థను ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. అన్నదానం, రక్తదానం, విద్యా, వైద్య సాయం, అవయవదానంపై అవగాహన, చెట్లు, జంతువులను సంరక్షించడం, పేదలకు ఉపాధి కల్పించడం, అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ ఉపాధ్యక్షులు బాలసుబ్రమణ్యం, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

కమనీయం రఘురాముని కళ్యాణం

తుమ్మలగుంటలో..

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలు అంగరంగవైభవంగా సాగాయి. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కళ్యాణోత్సవంలో తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీ శక్తి పీఠంలో..

ప్రజాశక్తి - రామచంద్రపురం : తిరుపతి జిల్లా, రామచంద్రపురం మండలం, రాయల చెరువు కట్ట సమీపాన ఉన్న శ్రీ శక్తి పీఠంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో నవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో పుత్ర కామేష్టి యాగం నిర్వహించారు. ఈ యాగంలో

మాతాజీ రమ్యానంద భారతి మహాస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ మహా వారాహి రాజ్యశ్యామలా సహిత శ్రీ లలిత పరమేశ్వరీ మంత్ర హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంతాన ప్రాప్తి కోసం వివిధ ప్రాంతాల నుండి దంపతులు పుత్ర కామేష్టి యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం శ్రీ శక్తి పీఠంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణంలో పాల్గొన్న భక్తులకి పీఠాధిస్వరి మాతాజీ రమ్యానంద భారతి మహాస్వామి పసుపు, కుంకుమ, బొందారం, చీర జాకెట్లుతో పాటు తీర్థ ప్రసాదాలను అందజేసి, ఆశీర్వచనాలు ప్రసాదించారు.

గూడూరులో..

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం కమనీయంగా సాగింది. మందిర కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం ఏర్పాటు చేశారు.

శ్రీ విజయ దుర్గ ఉప పీఠంలో.. గూడూరు పట్టణంలోని శ్రీ విజయ దుర్గ ఉప పీఠంలో ఆదివారం కోట సునీల్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నవమి వేడుకలు నిర్వహించారు. ఉదయం 7 నుండి 8 గంటల వరకు శ్రీ విజయ దుర్గ అమ్మ వారి నవావరణ హోమం నిర్వహించారు. పదిగంటలకు సీతా రాముల కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటల నుండి వసంత నవరాత్రుల లో 9 వ రోజు అమ్మ

వారికి విశేష పూజా కార్యక్రమం నిర్వహించారు. శ్రీ హనుమాన్ సుందర కాండలోని తొమ్మిదవ సర్గ హోమం, దశమహ విద్యలలోని శ్రీ భైరవి అమ్మవారి వజ్ర కవచ సహిత మూల మంత్రం హోమం, సామూహిక లలితా రహస్య సాహస్రక పారాయణం, శ్రీ సీతా రామ చంద్రుల విశేష ఏకాంత సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

తడుకు పంచాయతీలో..

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : శ్రీరామ నవమిని పురస్కరించుకొని పుత్తూరు రూరల్ మండలం, తడుకు పంచాయతీ, తిమ్మరాజు కండ్రిగ, శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగార్జున, రమణ, సందీప్ తనూజ, గ్రామ పెద్దలు రవి శేఖర్ రాజు, అమర్నాథ్, ప్రకాష్, టీడీపీ నాయకులు ఆదిమండడి, రెడ్డి వారి భాస్కర్ రెడ్డి అర్చకులు శివ కుమార్ శర్మ, కృష్ణ శర్మ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరు మండలం, తమ్మినపట్నంలో..

ప్రజాశక్తి - చిల్లకూరు : చిల్లకూరు మండలం, తమ్మినపట్నం, శ్రీ కోదండ రామ స్వామి దేవాలయంలో శ్రీరామ శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ సతీష్ యాదవ్, ఈ.వో గిరి క్రిష్ణ,టిడిపి మండల అధ్యక్షుడు ఉచ్చూరు వెంకటేశ్వర్లు రెడ్డి, పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

ఎర్రచందనం దుంగలు స్వాధీనం .. స్మగ్లర్ అరెస్ట్

స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలను, స్మగ్లర్ అరెస్ట్‌ను చూపుతున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శేషాచలం అటవీ పరిధి, అన్నమయ్య జిల్లా మండలం రాయచోటి-గడికోట మార్గంలో అక్రమంగా రవాణా చేస్తున్న నాలుగు ఎర్రచందనం దుంగలు, కారును స్వాధీనం చేసుకుని ఒక స్మగ్లర్ ను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్సు పోలీసులు తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఆర్ఎస్ఐ సి.వినోద్ కుమార్ బృందం శనివారం అన్నమయ్య జిల్లా రాజంపేట డివిజన్ సానిపాయ రేంజిలోని వీరబల్లి ఫారెస్టు బీటు పరిధిలో స్థానిక ఎఫ్బీఓ జి.అనిల్ కుమార్‌తో కలిసి కూంబింగ్ చేపట్టారని అధికారులు తెలిపారు. రాయచోటి-గడికోట మార్గంలో వాహనాలను తనిఖీలు చేస్తుండగా ఒక కారు వేగంగా రావడంతో అప్రమత్తమైన టాస్క్ ఫోర్సు పోలీసులు కారును ఆపేందుకు ప్రయత్నించారని, ఆ కారు ఆగకుండా వెళ్లడంతో టాస్క్ ఫోర్సు పోలీసులు వెంబడించి వాహనాన్ని ఆధీనంలోకి తీసుకున్నారన్నారు. కారులో ఉన్న వ్యక్తి దిగి పారిపోయే ప్రయత్నం చేయగా, చుట్టుముట్టి పట్టుకున్నామన్నారు. కారులో నాలుగు ఎర్రచందనం దుంగలను గుర్తించామన్నారు. కారుతో సహా ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషనుకు తరలించి డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారన్నారు.

రాజీవ్ నగర్ కాలనీలో అన్నదానం

అన్నదానం చేస్తున్న అన్నా రామచంద్రయ్య యాదవ్, అన్నా అనిత యాదవ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని జీవకోన రాజీవ్ నగర్ కాలనీలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ కోదండరాముల వారి ఆలయం వద్ద 2500 మందికి నగరపాలక సంస్థ కార్పొరేటర్ అన్నా అనిత యాదవ్, అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు అన్నా రామచంద్రయ్య యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు చిరంజీవులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాముల వారి దర్శనం అనంతరం స్థానిక ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొర్లగుంట ముని, బూత్ ఇన్చార్జి తులసి, కమిటీ మెంబర్లు ధనంజయ రెడ్డి, ముని రాజారెడ్డి, శీను యాదవ్, తిరుమల నాయుడు, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండేపాటి జన్మదిన వేడుకలు

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు కొండేపాటి గంగా ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ గంగా ప్రసాద్ సహాయ సహకారాలతోనే ఎమ్మెల్యేగా గెలిచానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, రహీం, శివకుమార్, శ్రీనివాసులు రెడ్డి, రవీందర్ రెడ్డి, పార్టీ అనుబంధ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రికలో..

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బిఎన్ కండ్రిగ మండలంలో ఘనంగా ప్రముఖ పారిశ్రామికవేత్త 4 నియోజకవర్గాల సమన్వయకర్త కొండేటి గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు, ముని చంద్ర నాయుడు, కార్తీక్ నాయుడు, రవి నాయుడు, రామనాథం, మనోహర్, ధనయ్య యాదవ్, మాజీ జడ్పిటిసి వీరరాఘవులు, సురేష్ యాదవ్, వెంకటరత్నం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌కు సన్మానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నూనతంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ డి.ఎస్.గణేషను టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పుత్తూరు మున్సిపాలిటీ టీడీపీ ప్రధాన కార్యదర్శి ధనపాల్, మాజీ మున్సిపాలిటీ ఛైర్మన్ ఎంఎస్ కరుణాకరన్, పుత్తూరు మున్సిపాలిటీ 10 వ వార్డు ఇంచార్జ్ డిజీ ధనపాల్, బాబు నాయుడు, అన్బలగన్, ఎం జి కైలాసం, బాలాజీ, బాలకృష్ణ, వీడి అశోక్, గోవిందస్వామీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినాయకాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - పిచ్చాటూరు: టీడీపీ సీనియర్ నాయకులు కొండేపాటి గంగాప్రసాద్ జన్మదిన వేడుకలను ఆదివారం నారాయణవనం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వినాయకుని ఆలయంలో పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జిల్లా ఫైనాన్స కమిటీ మెంబర్ కోనేటి సుమన్ కుమార్, మాజీ ఎంపీపీలు గోవిందస్వామి, ఏపీ భక్తాక్షలం డిసిసిబి డైరెక్టర్ ఊరప్పు, నారాయణవనం సర్పంచ్ శారదమ్మ, గణేషన్, లక్ష్మణ్ మాజీ సర్పంచు లు రవి సుధా బాబు శివ కుమా ర్ గాండ్ల గోవింద శెట్టి ఆనందరావు పీజీ ముఖేష్ గణేశ శర్మం, మొదలి యార్ ఎన్ రమేష్ విజయ్ కుమార్ రాం బాబు, మహిళలు టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE BEFORE HON'BLE M.A.C.T-CUM-XII ADJ COURT :: SRIKALAHASTI
MVOP NO. 13/2024
S. SEKHAR ...PETITIONER/CLAIMANT
VS
K. MUNICHAND (MINOR) Rep by his father Kannavaram Munisekhar ...Respondent NO.1
SUMMONS TO THE RESPONDENT NO.1
R1 residing at D.no 1/1360, NTR NAGAR, SRIKALAHASTI TOWN & MANDAL, TIRUPATHI DISTRICT.
Whereas the Petitioner/ Claimant filed a claim petitioner for compensation and the same was posted to 11.04.2025 for your appearance. You shall appear on that through advocate. If you failed to do so the case will be decide in your absence.
G. SIVA PRASAD,
Advocate, Tirupati.
CELL: 9703431113